


# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శుక్రవారం,8 ఆగస్టు 2025

8 పేజీలు


## చేనేత వస్త్రాలను ధరించండి ..

# ప్రాచీన కళను కాపాడండి

**- చేనేత దినోత్సవ ర్యాలీలో జిల్లా కలెక్టర్ , జెడ్పి చైర్ పర్సన్**





**ఏలూరు,మేజర్‌న్యూస్ :**భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి చేనేతరంగం చిహ్నంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు.గురువారం జిల్లా చేనేత,జౌళి శాఖ, ఏలూరు వారి అధ్వర్యంలో 11వ జాతీయ చేనేత దినోత్సవరం సందర్భంగా నిర్వహించిన ర్యాలీని జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి జెండాఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ పాల్గొన్నారు.ఏలూరు నగరములోని ఫైర్ స్టేషన్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయము వరకు చేనేతకార్మికులతో ర్యాలీ నిర్వహించబడింది.ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో భాగమైన చేనేతకు గుర్తుగా దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది ఆగస్టు7న జాతీయ చేనేత దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. మన చేనేత వస్త్రాలకు చేనేత వస్త్రాలు మనజాతి కెంతో గర్వకారణమని అన్నారు. ఈ రంగంలో మహిళలు కూడా ఎక్కువ మంది ఉన్నారన్నారు. మన దేశ సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలుస్తున్న చేనేత వస్త్రాలను ఆదరించి చేనేత కార్మికులకు అండగా నిలవాలన్నారు. జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ

- తరువాయి 2లో..

## దేశభక్తి పెంపొందించేలా హర్ ఘర్ తిరంగ ఉత్సవాలు

**- పలు ప్రాంతాలలో జాతీయ జెండా సెల్ఫీ పాయింట్లు**
**- జెండాతో సెల్ఫీ తీసుకొని వెబ్సైట్‌లో పోస్ట్ చేసి సర్టిఫికెట్లు పొందవచ్చు**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ప్రతిఒక్కరిలో దేశభక్తి భావన పెంపొందించేలా జిల్లాలో హర్ ఘర్ తిరంగ ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులకు సూచించారు.హర్ ఘర్‌తిరంగ ఉత్సవాలలో భాగంగా గురువారం స్థానిక కలెక్టరేట్ గోదావరిసమావేశం మందిరం వద్దజాతీయ జెండాతో సెల్ఫీ తీసుకునేలా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫోటో దిగారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆగస్టు 15 వరకు జరిగే హర్ ఘర్ తిరంగ ఉత్సవాలలో పెద్ద ఎత్తున అందరు భాగస్వాముల అవ్వాలని సూచించారు.ప్రజలలో దేశభక్తి భావన పెంపొందించేలా విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వం చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించాలని విద్యాశాఖ అధికారులకు సూచిం చారు. జాతీయ జెండాతో సెల్ఫీ దిగి హర్ ఘర్ తిరంగ వెబ్సైట్లో ఆ ఫోటోను పోస్ట్ చేస్తేవారికి సర్టిఫికెట్ జారీ అవుతాయని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం..

- గ్రాట్యూటీ,ఐఆర్‌తో పాటు పిఆర్ కమిషనర్ను వెంటనే నియమించాలి
- ఏపీ జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు




**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఉద్యోగులకు రావాల్సిన రాయితీలను వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏలూరు నగరంలోని రెవెన్యూ భవనంలో గురువారం ఏపీ రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన గ్రాట్యుటీ, ఐ ఆర్, తోపాటు పిఆర్ కమిషనర్ను ఏర్పాటు చేసి ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలను నివేదిక రూపంలో తీసుకొని అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

- తరువాయి 2లో..

## పేద కుటుంబాలకు రూ.31లక్షల సిఎం సహాయ నిధి చెక్కులు

**- అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** పేదల మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తున్నదని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు టిడిపి పార్టీ కార్యాలయంలో 49 మంది నిరుపేదలకు 31 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందన్నారు. నూజివీడు నియోజక వర్గంలో పట్టణానికి చెందిన 7గురి కుటుంబాలకు రూ,6,08,832లక్షలు, నూజివీడు మండలంలో 9 మందికి గాను, రూ.3, 87,505. లక్షల,ఆగిరిపల్లి మండలంలో 12 మంది బాధిత కుటుంబాలకు, రూ.8,00147.లక్షల, ముసునూరు మండలంలో 11 మందిబాధిత కుటుంబాలకు రూ.7,19,545. లక్షల. చాట్రాయి మండలంలో 4 కుటుంబాలకు, రూ,3,50,061.లక్షల, ఇతర ప్రాంత వాసుల 3 కుటుంబాలకు, రూ,1,58,134.లక్షల విలువైన చెక్కులను,బాధిత కుటుంబాలకు చెక్కులను మంత్రి అందజేశారు.గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే

- తరువాయి 2లో..

## పొంగి ప్రవహించిన జల్లేరు వాగు

**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ మారుమూల ప్రాంతంలో భారీ వర్షం కురవడంతో జల్లేరు కాలువ పొంగి ప్రవహించింది. బుట్టాయిగూడెం నుండి రెడ్డి గణపవరం వెళ్లే మార్గ మధ్యలో ఉన్న జల్లేరు వాగు పొంగిపొర్లింది. దీంతో జీలుగుమిల్లి ,బుట్టాయి గూడెం మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించుకుపోయాయి. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కాలువ కొంచెం తగ్గినప్పటికీ ఆర్టీసీ బస్సు కాలువ

- తరువాయి 2లో..





# చేనేత రంగాన్ని కాపాడటంలో ప్రభుత్వాల వైఫల్యం

**ఏలూరు,మేజర్ న్యూస్:** చేనేత కార్మికులను ,చేనేత రంగాన్ని కాపాడటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందయని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు విమర్శించారు. గురువారం స్థానిక 36వ డివిజన్ భగత్ సింగ్ సెంటర్లో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చేనేత కార్మిక సంఘం పతాకాన్ని కడుపు కన్నయ్య ఆవిష్కరించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి నులు పోగు దండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కన్నయ్య , వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చేనేత కార్మికులకు సంబంధించి అనేక సమస్యలను పరిష్కరించే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయట్లేదని వారు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సొంత మగ్గం ఉన్నవారికి 200 యూనిట్లు వరకు,మరమగ్గాలు ఉన్నవారికి 500 యూనిట్లు వరకు ఉచిత కరెంటు ఇస్తామని ప్రయత్నించిందని,ప్రభుత్వ ప్రకటనకు వారు అభినందనలు తెలుపుతూ ప్రభుత్వం ప్రకటించిన విధంగా అమలుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ



కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, చేనేత కార్మిక సంఘ కార్యకర్తలు ఎం శ్రీనివాసరావు, యర్రా నాగేశ్వరరావు,చిక్కం శెట్టి సుబ్రహ్మణ్యం,బాలాజీ శీలా సావిత్రి, కర్రా వరలక్ష్మి, గోళ్ళ జ్ఞానేశ్వరి, విశ్వనాథ సూర్యకాంతం, తూతిక సావిత్రి,యర్రా దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్‌లో బకాయి బిల్లులు విడుదల

**– మండల టీడీపీ అధ్యక్షుడు వేణు**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** 2024సం, రం సార్వత్రిక ఎన్నికల్లో కూటమి నాయకులు ఇచ్చిన మాట ప్రకారం 2014–2019 సం, రం.ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్‌లో ఆగిరిపల్లి మండల ంలో ఇల్లు నిర్మించుకుని బిల్లులు పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు గురువారం పెండింగ్లో ఉన్న బిల్లుల నిధులు ను రూ.1.32 కోట్లు కూటమి ప్రభుత్వం రిలీజ్ చేసినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు ఒక ప్రకటనలో తెలిపాడు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కృషితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సహకారంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలుపుకున్నందుకు వారికీ ఆగిరిపల్లి మండలం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని అన్నారు.

## యాచకులకు దుస్తులు పంపిణీ





**పాలకొల్లు,మేజర్ న్యూస్:** వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గుడి దగ్గర ఉన్న యాచకులకు చీర, జాకెట్టు, దుప్పట్లు , వైఎస్ఆర్సీపీ పార్టీ తరపున న్యాయ వాది వైఎస్ఆర్ సీపీ స్టేట్ మహిళా విభాగం ప్రధాన కార్య దర్శి కర్రా జయ సరిత అందజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా చేనేత విభాగం అధ్యక్షులువీర మల్లి ఖార్జున , జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ దేవా రాజేష్ , వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు మామిడి శెట్టి చిట్టిబాబు , శివ కుమార్ , రామానుజుల చిన మధు , మురళీ, నరసింహ రాజు , మహిళా నాయకులు పెచ్చెట్టి లక్ష్మీవిమల, కుసుమ ఝాన్సి హేమలత,పసుపులేటి కుమారి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏలూరులో కోకో రైతుల రాష్ట్ర సమావేశం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఈనెల 8వ తేదీ శుక్రవారం ఏలూరులో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రాష్ట్ర సమావేశం 8న మధ్యాహ్నం 2 గంటలకు ఏలూరు, పవర్ పేట లోని అన్నే భవనంలో ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు ముఖ్య అతిధులుగా విచ్చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి కోకో రైతు ప్రతినిధులు విచ్చేసి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. కోకో గింజలు ధర కిలో కు రూ.500 నుండి రూ.350కు క్రమంగా తగ్గించి వేయడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు.

## దివ్యాంగురాలికి లీగల్ గార్డియన్ షిప్ ధ్రువ పత్రం మంజూరు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మానసిక వైకల్యము కలిగిన దివ్యాంగురాలికి లీగల్ గార్డియన్ షిప్ ధ్రువ పత్రము మంజూరు చేయడంజరిగిందనివిభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.మానసిక వైకల్యముతో బాధపడుతున్న కైకలూరు వాస్తవ్యులు కుమారి కున్.దీప్.కు లీగల్ గార్డియన్‌గా దీప్ యుధిష్ఠరును నిర్ణయించుచూ గురువారం జిల్లా కలక్టర్ వెట్రిసెల్వి చే లీగల్ గార్డియన్ షిప్ ధ్రువీకరణ పత్రము మంజూరు చేయుట జరిగినదని రాంకుమార్ తెలియజేసారు.

# తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలు,బాలింతలకు అవగాహన





**ఏలూరు,మేజర్ న్యూస్ :** తల్లి పాలు ప్రాముఖ్యతపై జిల్లాలోని ప్రతీ గర్భిణీ, బాలింతలకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. తల్లి పాల వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసే పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం గర్భిణీలకు పౌష్టికాహారం అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లా డుతూ బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి ముర్రిపాలు తప్పనిసరిగా పట్టించాలన్నారు. తల్లిపాలు త్రాగే పిల్లల్లో రోగనిరోధకశక్తి పెంపొందు తుందన్నారు. తల్లిపాలు అందించడంవల్ల బిడ్డతో పాటు తల్లికి కూడా ఉపయోగాలు న్నాయన్నారు. అంతేకాక తల్లిపాలు ఎక్కువ నెలలు అంది ంచిన తల్లులకు బ్రెస్ట్ కాన్సర్ ప్రమాదం తక్కువగా ఉంటుందన్నారు. జిల్లాలోని బస్టాండ్లు, సినిమా హాళ్లు,మాల్స్, తదితర పబ్లిక్ ప్రదేశాలలో బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్‌లు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు ఐసిడిఎస్ పీడీ పి.శారద మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లి పాలు ప్రాముఖ్యతపై జిల్లాలోని ప్రతీ గర్భిణీ, బాలింతలకు అవగాహన కలిగిస్తున్నామన్నారు. జిల్లాలో 24 బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్‌లు ఉన్నాయని, మరికొన్ని ఏర్పాటుకు ఆలోచన చేస్తామన్నారు. కార్యక్రమంలో సిడిపిఓలు పద్మావతి, తులసి,లీగల్ అడ్వైజర్ రాఘవమ్మ, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ధరించండి .. ప్రాచీన కళను కాపాడండి

మొదటిపేజి తరువాయి

మన దేశంలో చేనేత రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. గ్రామాల్లో వ్యవసాయం తర్వాత అత్యధిక జనాభాకు చేనేత రంగమే ఉపాధికల్పిస్తుందన్నారు. మన చేనేత కళాకారుల నేత వస్త్రాలు ఖండాంతర ఖ్యాతి గడించాయన్నారు. ప్రజలు చేనేత ఉత్పత్తులను వాడేలా ప్రోత్సహించడం చేనేత కార్మికులకు మద్ధతు కల్పించడం ఈరోజు ముఖ్యమన్నారు. చేనేత రంగానికి బలమైన ఉతమిచ్చేందుకు ప్రభుత్వం అనేక కొత్త పధకాలు ప్రారంభించించదన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం..

మొదటిపేజి తరువాయి

అమరావతి జేఏసీ నాయకుడు దామోదర్ మాట్లాడుతూ ఉద్యోగులు ఏఒక్కరి దయ దాక్షిణ్యాల మీద ఉద్యోగంలో చేరలేదని కష్టపడి సంపాదించుకున్నామని తెలిపారు. విజయవాడలో రాష్ట్ర ఏపీ జేఏసీ నాయకులు సమావేశం జరుగుతుందని,దీనిపై ప్రభుత్వం ఆలోచించుకొని ఉద్యోగాల డిమాండ్లపై ప్రకటన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. లేనిపక్షంలో రెవెన్యూ ఉద్యోగులు తీసుకునే ప్రతి చర్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. మహిళా సంఘం నాయకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు కొన్ని ప్రత్యేక రాఖీలు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరి వాటి తో పాటు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలన్నిటిని చెల్లించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ జనరల్, ఏపీజేఏసి అమరావతి టీవీ ఫణి పేర్రాజు,అసోసియేట్ చైర్మన్, ఏపీజేఏసీ అమరావతి ఆర్.వి.రాజేష్ ,ప్రధాన కార్యదర్శి, ఏపీ ఆర్ఎస్ఏ రమేష్ ,చైర్మన్, ఏలూరు జిల్లా, ఏపీజేఏసీ అమరావతి శివ శంకర్, చైర్మన్ భీమవరం జిల్లా ఏపీజేఏసీ అమరావతి పారె లక్ష్మి, చైర్ పర్సన్,ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర మహిళా విభాగం పొన్నూరు విజయలక్ష్మి,సెక్రటరీ జనరల్, ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర మహిళా విభాగంఏ.ప్రమోద్ కుమార్,కార్యదర్శి, ఏపీ ఆర్ ఎస్ ఏ , ఏలూరు జిల్లా.జ్యోతి,సెక్రటరీ, ఏపీజేఏసీ అమరావతి రాంబాబు, జనరల్ సెక్రటరీ, ఏపీజేఏసీ అమరావతి ఏలూరు జిల్లా,ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు రూ.31లక్షల సిఎం సహాయ నిధి చెక్కులు

మొదటిపేజి తరువాయి

ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్ధిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు.మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తున్నదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు అవసరమైన ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పొంగి ప్రవహించిన జల్లేరు వాగు

మొదటిపేజి తరువాయి

దాటుతుండడంతో కాలువ ఉధృతికి బస్సు దిగిపోతుందేమో నన్నా భయంతో బస్సులో ఉన్న ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు.బడి పిల్లలు ఉన్న వాహనాలు ఆర్టీసీ బస్సు ప్రమాద పరిస్థితిలో కాలువ దాటకుండా ఉండేలా చూడాలని ఆయా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కోరారు.

# మార్గదర్శిగా నమోదు స్వచ్ఛందమే



## పి-ఫోర్ పై వక్రభాష్యం చెప్పే ప్రచారాన్ని ఉపేక్షించేది లేదు

## - ఇన్చార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం,మేజర్‌న్యూస్ : అత్యంత పేద వర్గాలను సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా ఉన్నతంగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పిఫోర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అట్టడుగుస్థాయిలో ఉన్న వారిని బంగారు కుటుంబాలుగా నామకరణ చేసి, సేవా హస్తం అందించే వారిని మార్గదర్శిలుగా పిలవడం జరుగుతుందన్నారు. బంగారు కుటుంబాలను ఆదుకోవడంలో మార్గదర్శల ఎంపికపూర్తిగా స్వచ్ఛందం గానే జరుగుతోందన్నారు. మార్గదర్శిలు నమోదుకు ఏ విధమైన ఒత్తిడి లేదన్నారు. ఆర్థికఅసమానతలు మరింతగా తగ్గితేనే సమాజానికి హితువుగా ఉంటుందనే ఉద్దేశంతోనే పి4ను చేపట్టడం జరిగిందన్నారు. ఈరోజు బంగారు కుటుంబంలో సాయం పొందినవారే రేపు మార్గదర్శిగా కావచ్చు అన్నారు. మార్గదర్శిలుగానమోదైన వారు బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని వారి కుటుంబ అవసరాలకు అనుగుణంగా ఆర్థిక వనరులు సమకూర్చుడం లేదా నైపుణ్య శిక్షణఇచ్చి ఆ కుటుంబాలను ఆర్థికంగా పైకి తీసుకురావడం, తదితర మార్గాల ద్వారా సహాయాన్ని, సేవలను అందజేయవచ్చు అన్నారు. పి4 కార్యక్రమంపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఎన్ఆర్ఐ లు,పారిశ్రామికవేత్తలు, వైద్యులు, పెద్ద అక్వా రైతులు, భూస్వాములు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యములు, ఇతర ఆర్థికంగా ఉన్నత వర్గాలకు చెందిన వారికి గత 15 రోజులుగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పి4 కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేస్తూ పూర్తి అవగాహన కలగచేయడం జరుగుచున్నదన్నారు. ఆసక్తి కలిగిన వారు మార్గదర్శకులుగా http://zeropovertyp4.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు కావచ్చునని సూచించారు. ఒక సారి వెబ్ సైట్ లోని సేవలను పరిశీలిస్తే ఏ సేవలను మీరు ఎంచుకోవచ్చునో అవగాహన వస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పి4 ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఒక లక్ష్యంతో చేపట్టడం జరిగిందని, ప్రభుత్వ లక్ష్యాన్ని వక్రీకరించి ఎవరు ప్రచారం చేయవద్దని ఇంచార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆ ప్రకటనలో కోరారు.

# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల పరిధి ఈదర గ్రామంలో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా తల్లులకు అవగాహన కార్యక్రమం ,ర్యాలీ నిర్వహించినట్లు సూపర్వైజర్ జి రాగమయి తెలిపారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లులకు తల్లిపాలు ,ముర్రుపాల ప్రాముఖ్యతను వివరిస్తూ,తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా, తల్లిపాలు తాగిన బిడ్డ ఆరోగ్యంగా ఉండి అన్ని రంగాలలో విజయం సాధిస్తారని,తల్లిపాలు తాగిన పిల్లలకు జ్ఞాపక శక్తి ఎక్కువగా ఉంటుందని, పిల్లలకు అంటూ వ్యాధులు కూడా శోకవని,కాబట్టి బిడ్డల ఆరోగ్యం దృష్ట్యా అందరూ పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం డి.నిర్మల, అంగన్వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# 9న బుట్టాయిగూడెంలో ఆదివాసి దినోత్సవ సభ



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** ఈనెల 9వ తేదీన ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో బుట్టాయిగూడెంలో జరిగే ఆదివాసి దినోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ అఖిలభారత రైతు కూలీ సంఘం ( ఏ ఐ కె ఎమ్ ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మల సురేష్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రామ నరసయ్య భవనంలో ఆదివాసి దినోత్సవ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మల సురేష్ మాట్లాడుతూ ఆదివాసీలు తరతరాలుగా ఆర్థికంగా ,సామాజికంగా, సాంస్కృతికంగా, వెనకబడి చీకట్లో మగ్గుతున్నారని అయన అన్నారు. ఇటీవల దేశంలో ఆపరేషన్ కగార్, తీసుకువచ్చి అడవి నుండి ఆదివాసీలను గెంటివేసే కార్యక్రమాల్ని చేపట్టారని చెప్పారు. ఏజెన్సీ 5వ షెడ్యూల్ ప్రాంతం అభివృద్ధి పేరుతో ఆదివాసీలను నిర్వాసితులు చేస్తూ తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన ఆదివాసి గిరిజనులకు ఇప్పటికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. ఆదివాసి గిరిజన ప్రజలలో మలేరియా,టైఫాయిడ్ ,డెంగు లాంటి విష జ్వరాలు విలయతాండం చేస్తా ఉంటే ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గిరిజన విద్యార్థులకు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకం గిరిజన రైతులకు పూర్తిస్థాయిలో అందలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు కారం రాఘవ,కలుము. రాముడు ,రాజు, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు తగరం బాబురావు. కన్నారావు,వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికుల క్షత్రియ నాయకుడు లక్ష్మణ స్వామికి ఘన నివాళులు



కలిదిండి/క్రైకలూరు, మేజర్ న్యూస్ : అగ్నికుల క్షత్రియుల చరిత్రను వెలికి తీసి ప్రజలకు తెలియజేసిన మహోన్నత వ్యక్తి పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ అని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం తాడినాడ పంచాయతీ సున్నంపూడి గ్రామంలో పొన్నమండ లక్ష్మణస్వామి వర్మ 156 జయంతి సందర్భంగా అగ్నికుల క్షత్రియ నాయకులుతో కలిసి ఆయన చిత్రపటమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వృత్యరీత్యా ఆయుర్వేద వైద్యుడు అయిన పొన్న మండ లక్ష్మణ స్వామి వర్మ దేశంలో నలుమూలలా తిరిగి చరిత్రను శోధించి వందల సంవత్సరాలు దక్షిణ భారతదేశా న్ని పరిపాలించిన అగ్నికుల క్షత్రియులని మద్రాస్ బ్రిటీష్ గవర్నమెంట్ వారికి ఆధారాలు చూపించి తెలుగు ప్రాంతాలలో అగ్నికుల క్షత్రియులని తమిళ ప్రాంతాలలో వన్ని కుల క్షత్రియులని పిలవాలని 1929 వ సంవత్సరంలో బ్రిటీష్ వారి చేత ఉమ్మడి మద్రాసు శాసనసభ తీర్మానాన్ని ప్రతిపాదించి జీవో నెంబర్ 271/1929 ద్వారా అగ్నికుల క్షత్రియులకు ఒక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ నాయకులు వాటాల దశరథ రామ్, కొల్లాటి మార్రాజు, చిప్పల నరసింహస్వామి, సంగాని బాబురావు, పొన్నమండ వెంకట చలపతిరావు, పొన్నమండ బుల్లియ, కొల్లాటి వెంకటేశ్వరరావు, రామాడి రాజు, కొల్లాటి సత్యనారాయణ, పొన్నాల లక్ష్మణరావు, వాతాడి రాంబాబు, కొల్లాటి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డకు పాలు ఇవ్వడం తల్లికి ఆరోగ్యకరం



**పెదవేగి,మేజర్ న్యూస్ :** బిడ్డకు పాలు ఇవ్వడం తల్లికి ఆరోగ్యకరం ,తల్లి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని అంగన్వాడి పెదవేగి సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్.పార్వతి అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం మండల కేంద్రం పెదవేగిలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ తల్లిపాలకు మించిన ఔషధం బిడ్డలకు మరొకటి లేదని, తల్లిపాలతో బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఎదుగుతుందన్నారు. దీంతోపాటు తల్లి ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు దరి చేరవని ఆమె వివరించారు. ప్రసవం జరిగిన అరగంటలోపు ఇచ్చే ముర్రిపాలతో శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డకు పాలిస్తే అందం తరిగిపోతుందని అపోహలో కొంతమంది ఉన్నారని తెలిపారు. కానీ ఇది నిజం కాదని,బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని తల్లులు తమ బిడ్డలకు పాలిచ్చి వారి ఆరోగ్యంతో పాటు పిల్లల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మావతి వర్షిని, అంగన్వాడి కార్యకర్తలు కృష్ణవేణి, అనురాధ, మల్లిక,ఆశా కార్యకర్త తులసి, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.

## పేలుడు పదార్థం అని తెలిక ముట్టు కోవడం వల్ల చేతివేళ్లు పోయాయి



పెనుమంత్ర,మేజర్ న్యూస్ : పోలమూరు గ్రామంలో అక్రమ నాటు తుపాకులు, పేలుడు పదార్థాలు పోలీసులకు దొరికిన సంగతి తెలిసిందే. అయితే పేలుడు పదార్థం అని తెలిక తన కుమారుడు ముట్టు కోవడం వల్ల చేతివేళ్లు పోయాయని తండ్రి రెల్లి శ్రీనివాస్ వాపోయాడు. ఆయన కథనం మేరకు గడచిన మే నెల వేసవి సెలవుల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న తన కుమారుడు రెల్లి శివ గణేష్ బ్రాహ్మణ చెరువు రహదారి పక్కన పడి ఉన్న డబ్బాను తీసుకొని చేతితో ఊపాడని, అలా చేసిన వెంటనే ఒక్కసారిగా పేలుడు వ్యాపించి కుడిచేయి వేళ్ళు కట్ అయిపోయాయని అన్నారు. ఈ ప్రాంతంలో పేలుడు ఏమిటని ఆరా తీసాం కానీ మాకు అంతు చిక్కలేదని,పోలమూరు శివారులో ఆక్వా చెరువులపై పేలుడు పదార్థాలు ఉపయోగిస్తున్నారని ఆ నోట ఈ నోట వ్యాపించినా అసలు విషయం నిర్ధారించలేకపోయామని అన్నారు. శనివారం రాత్రి పోలీసుల తనిఖీ సంఘటనతో అప్పుడు జరిగిన ప్రమాదానికి సంభవించిన పేలుడు పదార్థాలు ఆక్వా రైతుల సంబంధించినవేనని తెలుస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## 11న పెనుగొండ ఎంఎంసి కమిటీ ప్రమాణ స్వీకారం



పెనుగొండ, మేజర్ న్యూస్ : పెనుగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ (మార్కెట్ యార్డ్) నూతన చైర్మన్ బడేటి బ్రహ్మజీ ప్రమాణ స్వీకార సభ ఈ నెల 11వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని స్థానిక టి.డి.పి. మండల కమిటీ అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి గురువారం ఇక్కడ తెలిపారు. పెనుగొండ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర మంత్రులు, జిల్లా లోని శాసన సభ్యులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

## మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడమే ఏలూరు ఇంజనీరింగ్ కాలేజ్ ముఖ్య ఉద్దేశం





**పెదవేగి ,మేజర్ న్యూస్ :** ఏలూరు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీతో బి.టెక్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు పరిచయ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ వనమూ రాఘవేంద్ర రావు, ప్రిన్సిపాల్ –డాకర్ పి. బాలక్రిష్ణ ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా అడిషినల్ సూపరిండెంట్ అప్ పోలిస్ ఎన్. సూర్య చంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి.బాలక్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతు కళాశాలలో అంకిత బామతో పనిచేసే అద్యాపకులు, సకల సౌకర్యాలతో విద్యార్థులకు మంది భవిష్యత్తు, నిర్మిస్తుందని తెలిపారు.

విద్యార్థులకు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. కళాశాలలో విద్యార్థులను పర్యవేక్షించడాని కి కౌన్సిలర్లను నియమిస్తామని విద్యార్థులకు తగిన సహాయ సహకారాలు అంద జేస్తా రాని తెలిపారు. కమ్యునికేషన్ సీల్స్ కొసం ఒక యాప్ ని విపయోగించి విద్యార్థుల స్కీల్స్ కొసం డెమో కల్పించామన్నారు. కళాశాల ఫౌండర్ చైర్మన్ మాజీమంత్రి వనమా వేంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద విద్యార్థులకు తక్కువ ఖర్చుతో ఇంజనీరింగ్ వంటి ఉన్నతీ విద్యా అవకాశాలను కల్పించడానికి ఈ కళాశాలను 2008లో సాపించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు 22 బస్సులతో కవాణ సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని,అహర్నిశలు శ్రమించి ఆధునిక టెక్నాలజీలను అభ్యసించి మంచి ఉద్యోగావకాశాలు పొందాలని ఆకాంక్షించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్.సూర్య చందరావు మాట్లాడుతూ విద్యార్థుతో ఉన్న ఆత్మనూన్యత భావాల్ని విడిచి, క్రమ శిక్షణతో విద్యని నేర్చుకోవాలని చెప్పారు. చెడు గుణాల్ని విడిచి మంచి నడవడికతో విద్యని అభ్యసించాలని,ప్రస్తుత యువత ఒత్తిడిని తట్టుకోలేక మత్తు పదార్దాలకి బానిసలవుతున్నారని, వాటికి దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు.మత్తు పదార్థాల నివారణ,రహదారి భద్రత,సైబర్ క్రైమ్స్‌లాపై తగు జాగ్రత్తలు,విద్యార్థులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన





**ద్వారకతిరుమల, మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో గల జి.కొత్తపల్లి సెక్టార్ లోని దొరసానిపాడు అంగన్వాడీ సెంటర్‌లో ప్రపంచ తల్లి పాల వారోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేసి గర్భవతులు, బాలింతలను ఉద్దేశించి సెక్టార్ సూపర్వైజర్ ఎం. లక్ష్మిరాజ్యం మాట్లాడుతూ గర్భవతి ప్రసవించిన గంటలోపు ఇచ్చే ముర్రుపాలు శిశు వుకు మొట్టమొదటి టీకాగా పనిచేస్తాయని బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని తరచుగా అనారోగ్యం బారిన పడకుండా దోహదప డుతుందని, ముర్రు పాలు త్రాగించటం వల్ల తల్లీ బిడ్డల మధ్య అనుబ ంధం పెరుగుతుందని తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించాలని తెలియజేశారు.

అంతేకాకుండా తల్లి బిడ్డకు పాలు ఇవ్వటం బిడ్డకు మాత్రమే ప్రయోజనం కాదని తల్లులకు కూడా మానసికంగా, ఆరోగ్యంగా,ఆర్థికంగా రక్షణ లభిస్తుందని మరియు గర్భానికి, గర్భానికి మధ్య వ్యవధి ఏర్పడుతుందని రొమ్ము కాన్సర్ లాంటి వ్యాధుల నుండి రక్షించుకోవచ్చని తెలియజేసారు. అనంతరం ఎం ఎల్ హెచ్ వి ప్రియ మాట్లాడుతూ బిడ్డకు పాలు పట్టే విధానాల గురుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురుంచి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం డి. గాయత్రి, పి హెచ్ ఎన్ దుర్గ, అంగన్వాడీ కార్యకర్తలు బి.అమ్మాజీ, వి.లక్ష్మి, బి.సుష్మ అంగన్వాడీ హెల్పర్‌లు సరోజినీ, శారద, బీబీజాన్ ఆశాకార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి : ఎమ్మెల్యే చింతమనేని





**పెదవేగి,మేజర్ న్యూస్ :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా దెందులూరు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన పర్యటనల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని , ఈ అంశంలో స్థానిక సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశించారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వాన పత్రికలు అందించి, పుష్పగుచ్చలను అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనను వివరిస్తూ గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమాల్లో ప్రజల నుంచి వచ్చిన పలు అంశాలపై వచ్చిన వినతులను సైతం సత్వరమే పరిష్కరించే లాగా ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

### మండలంలో సహకార సంఘాలకు చైర్మన్‌లు నియామకం





**నర్సాపురం, మేజర్‌న్యూస్:** ప్రాథమిక సహకార సంఘాలకు చైర్మన్‌లతో పాటు, ఇద్దరు సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నరసాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి చైర్మన్ గా అధికారి అనంతరామారావు, ఎల్ బి చర్ల సహకార సంఘానికి చైర్మన్‌గా గుబ్బల వీరాస్వామి, సీతారామపురం సహకార సంఘానికి చైర్మన్గా కలవకలను వీరాస్వామి, పీఎం లంక సహకార సంఘానికి పులపర్తి సూర్యారావు, కొప్పురు సహకార సంఘ చైర్మన్ గా అందే నరీన్, మల్లవరం సహకార సంఘానికి సంది నరసింహారావును చైర్మన్ గా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి.

## కన్నాపురంలో వేడుకగా జరిగిన తల్లిపాల వారోత్సవ కార్యక్రమం





**ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్ :** మండలంలోని కన్నాపురం గ్రామంలో గురువారం ఉదయం జంగారెడ్డిగూడెం ప్రాజెక్ట్ గోపాలపురం సెక్టర్ కన్నాపురం కేంద్రం నందు తల్లిపాల వారోత్సవాలను ఆఖరి రోజు ఘనంగా ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా బాలింతలు,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఐసిడిసి సూపర్వైజర్ మేరీ పాల్గొని మాట్లాడుతూ ప్రసవం తర్వాత తల్లి ముందుగా బిడ్డకు ఇచ్చే పాలు అమృతం లాంటివని ఇది తల్లికి మాత్రమే సాధ్యమని తల్లిపాలల్లో విటమిన్ – ఎ"ఉంటుందని బిడ్డ ఆరు నెలలు పూర్తయ్యే వరకు తల్లిపాలు ఇవ్వాలని, తల్లి పాలపై అవగాహన కల్పించారు.తల్లిపాలు ఇచ్చేటప్పుడు పరిశుభ్రత పాటిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలని బిడ్డ పుట్టినప్పుడు తల్లిపాలు పట్టించాలని,బాలి ంతలు మంచి పోషకాహారం తీసుకుంటూ బిడ్డకు కేవలం తప్ప ఆహారం ఇవ్వకూడదని, పోత పాలు వల్ల వచ్చే నష్టాల గురించి వివరించారు. అనంతరం ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యు భాగ్యశ్రీ, డి వీర ధనలక్ష్మి, డి అక్షయ కుమార్,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్ పర్సన్ పోలిన శ్రీనివాస్‌ను కలిసిన టిడిపి నాయకులు





**ద్వారకతిరుమల, మేజర్ న్యూస్:**సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన పోలిన శ్రీనివాసరావుని ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల సీనియర్ నాయకులు,మాజీ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు మీపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ రైతులకు మేలుకరమైన సొసైటీగా మార్చాలని ఆయన అన్నారు.పెద్దల అందరి ఆశీస్సులతో రైతాంగానికి మరింత దగ్గరగా ఉంటూ పనిచేస్తానని,సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు అన్నారు. మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ఆయనను కలిసి స్వామివారి దుస్సాలువాలు కప్పి ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఆచంట సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ పాకలపాటి మధు బ్రహ్మాజీ, కుంచం చంటియ్య, నాని ,మురళి, కిషోర్, తాటి చిన్న,తదితరులు పాల్గొన్నారు.

# చేనేత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి





**– శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ**

**తణుకు మేజర్ న్యూస్ :** చేనేతను అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొ ని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా చేనేత వస్త్రాలకు గుర్తింపు తీసుకువచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని చెప్పారు. చేనేతపై ఆధారపడి బ్రతుకుతున్న కార్మికులు క్రమేపి తగ్గుతున్నారని తెలిపారు. దీనిని నివారించడానికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా ముడిసరుకు కొరతతో పాటు ఉత్పత్తి లేకపోవడం ప్రధాన కారణమన్నారు. దీనికితోడు గిట్టుబాటు ధర లేకపోవడంతో ఒక కారణమన్నారు. చేనేత కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడి గత ప్రభుత్వం సరియైన చర్యలు తీసుకోకపోవడం వలన చేనేత వృత్తిని విరమించుకున్నారని విమర్శించారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేనేత వస్త్రాల వినియోగంపై ప్రజల్లో అవగాహన, కల్పించి వారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయంగా చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. చేనేత మగ్గాలు నిర్వహిస్తున్న వారికి 200 యూనిట్లు యాంత్రికరణ ద్వారా నేత కార్మికు లకు 500యూనిట్లు ఉచిత విద్యుత్ అందించే విధంగా ప్రణాళికలు రూపొ ందిస్తున్నట్లు చెప్పారు. చేనేత వస్త్రాలపై విధించే పన్నులు ప్రభుత్వం భరించేవిధంగా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లు చెప్పారు. అనంతరం చేనేత కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో తణుకు ఏఎమ్ సి చైర్మన్ కొండేటి శివ,చేనేత కార్పొరేషన్ మాజీ చైర్మన్ వావిరాల సరళదేవి, మున్సిపల్ మాజీ చైర్మన్ డా.దొమ్మేటి వెంకట సుధాకర్,కూటమి,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం పలు ప్రాంతాల్లో ఉన్న చేనేత కళాకారులకు ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం తరుపున ప్రశంసా పత్రాలు సంఘ ప్రతినిధులు,తాను అందజేసినట్టు మార్టేరు లోనిరాష్ట్ర చేనేత విభాగాల రాష్ట్ర రాజకీయ అధికార ప్రతినిధి అల్లాడ సూర్య భాస్కర్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆచంట నియోజకవర్గ ఆచంట వేమవరం గ్రామంలో చేనేతల్ని కలుసుకొని వాళ్ల కళ నైపుణ్యాన్ని గుర్తించి ప్రశంసా పత్రాలు ఇచ్చినట్టు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు 24వేల రూపాయలు కొనసాగించాలని, ప్రతి నియోజకవర్గంలో నేత బజార్ ఏర్పాటు చేయాలని, చేనేత కార్మికుల్ని ఉపాధి హామీ పథకంలో చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమం లో చేనేత కార్మికులు రుద్రాక్షల వీరలక్ష్మి, ముప్పన సుబ్రహ్మణ్యం,తాళ్ల కుమారస్వామి తమ్మ కనకరాజు తదితరులు పాల్గొన్నారన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్న రహదారి మరమ్మత్తులు



కైకలూరు, మేజర్ న్యూస్, కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ చొరవతో అస్తవ్యస్థంగా మారిన కైకలూరు నుంచి గోపవరం మీదుగా వరహాపట్నం జంక్షన్ రోడ్డుకు మోక్షం లభించింది. సంబంధిత శాఖ అధికారులతో,ప్రభుత్వంతో చర్చించి కైకలూరు – కలిదిండి రోడ్డు మరమ్మతులకు 3 కోట్ల రూపాయిల నిధులు మంజూరు చేయించారు. ప్రస్తుతం ఈ రోడ్డు నిర్మాణం దశలో ఉంది. కైకలూరు లో 600 మీటర్లు, గోపవరం లో 200 మీటర్లు, వరహాపట్నం జంక్షన్‌కు 310 మీటర్లు పనులు జరుగుతున్నాయి. అలానే ప్రయాణికులను, వాహనదారులను భయబ్రాంతులకు గురిచేస్తున్న పుల్లవ డ్రైన్ బ్రిడ్జి వర్షాకాలంలో ముంపు బారిన పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యే కామినేని చొరవుతూ పుల్లవ డ్రైన్ బ్రిడ్జి నిర్మాణానికి 1.5 కోట్ల రూపాయిలు మంజూరయ్యాయి ప్రస్తుతం టెండర్ దశలో ఉందని ఎమ్మెల్యే కామినేని తెలిపారు.ఈ సందర్భంగా వాహనదారులు,ప్రయాణికులు ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మోడల్ గ్రామాలను పరిశీలించిన అధికారులు



**కునూరు,మేజర్న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రతి మండలంలో కొన్ని గ్రామాలను మోడల్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా అధికారులు ఆదేశాల ప్రకారం మండల స్థాయి అధికారులు మోడల్ గ్రామాలను ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగా కుక్కు నూరు మండలంలో 23 గ్రామాలను మోడల్ గ్రామాలుగా ప్రకటించారు ఆ గ్రామాలలో పారిశుధ్యం మరుగుదొడ్ల నిర్వహణ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ పాఠశాల నిర్వహణ ఎస్ డబ్ల్యు ఎం షెడ్ నిర్వహణ గ్రామాలు శుభ్రంగా ఉండేటట్టుగా అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది వాటిని పరిశీలించడానికి కుక్కునూరు మండలానికి పక్కనే ఉన్న వెలే రుపాడు ఎంపీడీవో శ్రీహరి ఏ ఈ జగదీష్ డిప్యూటీ ఎంపీడీవో ఐ సిడిఎస్ ఇలా నాలుగు టీములుగా ఏర్పడి కుక్కునూరులోని దాచారం కివ్వాక కుక్కునూరు ఈ మూడు గ్రామాలనుగురువారం నాడు పరిశీలించడం జరిగింది.అనంతరం టీం అధికారి ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ ఈ మూడు గ్రామాలు చాలా అద్భుతంగా ఉన్నాయని పారిశుధ్యం మొదలైన విషయాలు అన్నీ కూడా చక్కగా నిర్వహిస్తున్నారు అనివారు అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ధర్మ గోవింద్ గణేష్ శ్రీరామచంద్రమూర్తి ఎంఆర్సి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మార్గదర్శులతో
# బంగారు కుటుంబాల అనుసంధానం పూర్తిచేయాలి

**– ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్**
**– పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జేసీ పి.ధాత్రిరెడ్డి**




**ఏలూరు,మేజర్న్యూస్ :** జిల్లాలో పీ4 కార్యక్రమంలో ఇంతవరకు 51,192 బంగారు కుటుంబాలతో 6,654 మంది మార్గదర్శులు అనుసంధానించా మని జిల్లా కె.వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కి తెలిపారు. రాష్ట్ర సెక్రటేరియట్ నుండి పీ4 కార్యక్రమం, ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి, ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు, అన్నాక్యాంటీన్ల నిర్వహణ,తదితర అంశాలపై వివిధ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించారు.ఏలూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా జాయింటు కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఇతర జిల్లా అధికారులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ కె.విజయానంద్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో మార్గదర్శులతో బంగారు కుటుంబాలు అనుసంధానం త్వరితగతిన పూర్తిచేయాలని,మార్గదర్శకులపై ఎటువంటి ఒత్తిడి చేయకుండా వారికి వారే స్వచ్ఛందంగా పీ4 కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు.జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ బంగారు కుటుంబాలు ఆర్థికాభివృద్ధికి అవసరమైన ప్రాధాన్యతలపై బేసిక్ నీడ్ సర్వే పూర్తిచేశామని అన్నారు.మార్గదర్శులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా పాల్గొనేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు పనులను వేగవంతం చేస్తున్నామని, ఇప్పటికే చింతలపూడి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుచేయడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ సేవల పట్ల ప్రజలలో సంతృప్తి స్థాయి మరింత పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్నా కేంటీన్ల నిర్వహణలో ఎటువంటి ఫిర్యాదులు లేకుండా చూస్తున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు, సిపివో సి.హెచ్. వాసుదేవరావు,జిల్లా పరిషత్తుసిఇవో యం.శ్రీహరి, వ్యవసాయశాఖ జెడి షేక్ హబీబ్ భాషా,డిఈఓ వెంకటలక్ష్మమ్మ, డిపిఓ కె.అనురాధ, డిఎంహెచ్ఓ డా. పి.జె.అమృతం, జిల్లా పరిశ్రమల అధికారి పి సుబ్రహ్మణ్యేశ్వర రావు,సర్వ శిక్ష అభియాన్ ఏపిసి డా.కె పంకజ్ కుమార్,మత్స్యశాఖ డిడి బి.నర్సయ్య,పశుసంవర్ధకశాఖ డిడి డా.గోవింద రాజు, ప్రభృతులు పాల్గొన్నారు.

## 6 సహకార సంఘాలకు చైర్మన్ల నియామకం

**టీడీపీకి 4, జనసేనకు 2 కేటాయింపు**



**ద్వారకా తిరుమల, మేజర్న్యూస్:** మండలంలోని ఆరు సహకార సంఘాలకు కూటమి ప్రభుత్వం చైర్ పర్సన్స్ లను నియమించింది. తెలుగుదేశం పార్టీకి నాలుగు, జనసేన పార్టీకి రెండు, కేటాయించింది. ద్వారకా తిరుమల సొసైటీ చైర్ పర్సన్ పోలిన శ్రీనివాసరావు, జి కొత్త పల్లి సొసైటీ చైర్ పర్సన్ రేగంటి రాంబాబు, రామన్నగూడెం సొసైటీ చైర్పర్సన్ బొబ్బ వెంకట రామారావు, తిరుమలంపాలెం సొసైటీ చైర్ పర్సన్%శ్రీ% మాసిరెడ్డి శ్రీహరి గంగాధరరావు, గుండుగొలనుకుంట సొసైటీ చైర్ పర్సన్ అద్దంకి రామచంద్రశేఖర్, గుణ్ణంపల్లి సొసైటీ చైర్ పర్సన్ అక్కిశెట్టి సుధాకర్ నియమితులయ్యారు.

# చించినాడ అరుంధతి పేటలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి



**యలమంచిలి, మేజర్ న్యూస్:** మండలంలోని చించినాడ అరుంధతి పేటలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతూ గురు వారం సంఘస్తుల ఆద్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాల సిబ్బందికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘ పెద్దలు తెన్నేటి స్టాలిన్, మొమ్మిడివరపు ఆంజనేయులు, శెట్టిమి భాస్కరరావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా లోఓల్టేజి సమస్య వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సమస్యతో కొన్ని సందర్భాల్లో ఫ్యాన్లు లైట్లు ఫ్రిజ్లు కాలిపోతున్నాయని వాపోయారు. ఓల్టేజ్ సమస్యతో రాత్రి సమయంలో ఇళ్లల్లో ఫ్యాన్లు తిరగకపోవడంతో పిల్లలు వృద్దులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కేవలంలో వోల్టేజ్ వల్లనే విద్యుత్ బల్బులు కాంతినివ్వకుండా దీపం బుడ్డి మాదిరిగా వెలుగుతున్నాయని అధికారులకు తమ గోడును వినిపించారు. సమస్యపై ఎన్నిసార్లు విన్నవించినా అధికారులు స్పందించడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నూతన ట్రాన్స్ఫార్మ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట స్వామి, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, రత్నం, యోహాను, గోపాలకృష్ణ, రత్నరాజు, యోహాన్, జయశ్రీ, మరియమ్మ, అనసూయ సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చేనేత వస్త్రాలు ధరించాలి

## - 11వ జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు




**భీమవరం,మేజర్ న్యూస్ :** చేనేతను ప్రోత్సహించేందుకు ప్రజలు చేనేత వస్త్రాలను ధరించడంతోపాటు, వాటిని ధరించడంలో వున్న సౌలభ్యంపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు.

జిల్లా చేనేత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 11వ జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీని గురువారం భీమవరం ప్రకాశం చౌక్ లో ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. చేనేత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని,చేనేత వస్త్రాలు కొనుగోలు ద్వారా చేనేత కార్మికులను ప్రోత్సాహం లభిస్తుందన్నారు.

వస్త్రాలు ధరించడంలో సౌలభ్యంతోపాటు,ఆరోగ్యపరంగా కూడా మంచి చేకూరుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 95 శాతం చేనేత ఉత్పత్తులు మన దేశం నుండే ఉన్నాయని, నేటి యువతకు చేనేత వస్త్రాల గురించి పెద్దలు చెప్తే గానీ తెలియని విషయంగా మారిందన్నారు. అనంతరం ప్రకాశం చౌక్ సెంటర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ రావి రాంబాబు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్ధులకు కుట్టు మిష్నన్లు పంపిణీ



పాలకొల్లు, మేజర్ న్యూస్ : స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి అధ్యక్షతన మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు కుట్టు మిషన్లను డబ్ల్యూ. ఎఫ్.ఎఫ్.ఐ నర్సాపురం వారి సహకారంతో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా టి.రాజరాజేశ్వరి ,మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు నైపుణ్యాలతో కూడిన మూడు నెలల టైలరింగ్ విద్యను అభ్యసించడం వలన కాలేజీ ఫీజులు, పరీక్ష ఫీజుల కోసం తల్లిదండ్రుల మీద ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడి తాము నేర్చుకున్న టైలరింగ్ ద్వారా తనతో పాటు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. 18 మంది విద్యార్థినులు శిక్షణను పూర్తి చేసుకున్న వారిలో 11 మంది విద్యార్థినులకు కుట్టుమిషన్లు అందజేశారు. విద్యార్థినిలు ఎం.నవ్య ,పి. మేఘన ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి. కృష్ణ, ఐ.క్యు. ఎ సి కోఆర్డినేటర్ కె.భద్రాచలం, క్రమశిక్షణా కమిటీ కన్వీనర్ డా బూసి వెంకట స్వామి, స్టూడెంట్ కౌన్సిల్ కన్వీనర్ ఎం. రామకృష్ణ, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ బి.కే.వి.రామలక్ష్మి,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు,

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలకు సిపిఎం నిరసన




**నరసాపురం,మేజర్‌న్యూస్ :**భారతదేశం వస్తువులపై అమెరికన్ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అధిక సుంకాలు విధించే విధానాన్ని ఖండిస్తూ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో గురువారంనిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ, అమెరికన్ సామ్రాజ్యవాదం పెత్తందారీ విధానం ట్రంపు రూపంలో మన దేశం వస్తువుల మీద అధిక సుంకాలను విధిస్తూ మన దేశ ఆర్థిక వ్యవస్థను నష్టం చేకూర్చే విధంగా వ్యవహరిస్తుందన్నారన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికన్ అధ్యక్షుడు ట్రంప్ విధానాలపై మౌనంగా ఉండటం తగదన్నారు. మనదేశ సార్వభౌమ అధికారాన్ని ఏ దేశానికి తాకట్టు పెట్టకుండా స్వతంత్ర విధానాన్ని అమలు చేయాలన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాద పెత్తందారి విధానాలకు భారతదేశం లోబడి ఉండకూడదన్నారు. ఏ దేశానికైనా వస్తువులను ఎగుమతి చేయటం ఏ దేశం నుండి అయినా వస్తువులను దిగుమతి చేసుకునే అధికారం హక్కు మన దేశ పరిస్థితులు అనుగుణంగా మనకు మనంగ నిర్ణయాలు తీసుకునే అధికారం ఉందన్నారు. మన దేశ అంతరంగిక విషయాలలో అమెరికన్ సామ్రాజ్యవాద పెత్తనాన్ని ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు పొగాకు నారాయణరావు, బుడిద జోగేశ్వరరావు, కొడి లక్ష్మణ్ జి ఆజాద్, పున్నని అప్పలనాయుడు,పొన్నాడ మల్లేష్, వాస రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# 9న ఏపీ నిట్ స్నాతకోత్సవం

**2021-25 బ్యాచ్ విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం**

**ముఖ్య అతిథిగా హాజరు కానున్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రెసిడెంట్ వి.రాజన్న**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:**నేషనల్‌ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)7వ స్నాతకోత్సవానికి ముస్తాబైంది. ప్రాంగణంలోని రవీంద్ర కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించే వేడుకకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేశారు. ఈ విద్యా సంస్థను 2015లో ఏర్పాటు చేయగా ఇప్పటివరకు నాలుగేళ్ళ ఇంజినీరింగ్ కోర్సును ఏడు బ్యాచ్‌ల విద్యార్థులు పూర్తి చేసుకున్నారు. ప్రస్తుతం 2021-25 బ్యాచ్‌కు చెందిన 667 (బాలురు 506,బాలికలు161)మంది విద్యార్థులకు డిగ్రీలు (పట్టాలు) ప్రదానం చేయనున్నారు. వీరితోపాటు పిహెచ్డి పూర్తి చేసిన 29 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్ పట్టాలను అందజేయనున్నారు. సంస్థలో మొత్తం 8 కోర్సులను నిర్వహిస్తుండ గా ఆయా కోర్సుల్లో అత్యధిక గ్రేడ్ పాయింట్లు సాధించిన ఒక్కొక్కవిద్యార్థి చొప్పున మొత్తం8మంది విద్యార్థులకు, బ్యాచ్ వారీగా అద్భుత ప్రతిభకనబరిచిన ఓవిద్యార్థికి ఇనిస్టిట్యూట్ తరుపున బంగారు పతకాన్ని ప్రధానం చేస్తారు.

# స్వర్ణాంధ్రలో ఓరియంటేషన్ కార్యక్రమం




**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని సీతారాంపు రంలో గలస్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో జూనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఓరియంటేషన్ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, అధ్యాప కులు, ఎన్ఎస్ఎస్ సభ్యులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా విద్యాసంస్థల చైర్మన్ కె.వి. సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అద్దాల శ్రీహరిలు హాజరయ్యి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సురేష్ కుమార్,ఎ.గోపిచంద్.వి.స్వామినాధం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గంధం,ఎర్రచందనం చెట్ల దొంగలను కఠినంగా శిక్షించాలి



**పెదవేగి,మేజర్‌న్యూస్ :** రైతులు ఎంతో కష్టపడి 25, 30 ఏళ్లగా పెంచిన శ్రీగంధం, ఎర్రచందనం చెట్లను దొంగలు నరికే ఎత్తుకు పోవడం వలన రైతులు నష్టపోతున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ చెప్పారు. గురువారం పెదవేగి మండలం రాయన్నపాలెంలో గుది బండి రమేష్ రెడ్డికి చెందిన కొబ్బరి తోటలోని దొంగలు నరికి వేసిన శ్రీ గంధం చెట్లను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు,రైతులు పరిశీలించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని విజయరాయి, రాయనపాలెం, కొండలరావు పాలెం,బాపిరాజు గూడెం తదితర గ్రామాలలో కొబ్బరి తోటల్లో శ్రీ గంధం, ఎర్రచందనం, టేకు చెట్లను రైతులు పెంచుతున్నారని చెప్పారు. గత 25 సంవత్సరాలకు పెంచిన చెట్లను అమ్ముకుందామని రైతులు ఎదురు చూస్తుంటే అర్ధరాత్రి దొంగలు తోటల్లో పడి చెట్లను నరికివేసి దొంగతనంగా ఎత్తుకుపోతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీగంధం,ఎర్రచందనం వంటి చెట్ల దొంగలను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత గుది బండి రమేష్ రెడ్డితో పాటు తలకొండ జమలయ్య, మున్నంగి సుబ్బారెడ్డి, గుది బండి వీరారెడ్డి, ముక్కామల సదా వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు, వృద్ధులను గౌరవిద్దాం

**- వయోవృద్ధుల సంక్షేమం కోసం టోల్ ఫ్రీ నెం.14567**
**- జిల్లా అధికారుల ఓరియంటేషన్‌లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం-2007 పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, సినియర్ సిటిజన్స్,ట్రాన్స్ జెండర్ శాఖ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టం-2007 అమలుపై జిల్లా అధికారులకు ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ తల్లిదండ్రుల వృద్ధుల సంరక్షణలో ఆయా కుటుంబ సభ్యుల బాధ్యత వహించవలసివుం దన్నారు. తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమం సంరక్షణకోసం రూపొందించిన 2007 తల్లిదండ్రుల సీనియర్ సిటిజన్ల పోషణ సంక్షేమం చట్టం గురించి అందరూ తెలిసికోవాలని సూచించారు. ఈ విషయంపై తహశీల్దారులు కూడా అవగాహన కల్పించాలన్నారు. పిజిఆర్ఎస్‌లో వయోవృద్ధుల సంక్షేమం విషయంలో ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయని ఈ నేపధ్యంలో వాటిని పరిష్కరించేందుకు జిల్లా అధికారులకు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది గంటా రాజశేఖర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం-2007లో పేర్కొన్న పలు అంశాలను వివరించారు. తల్లిదండ్రులతో సహా ఎవరైనా సీనియర్ సిటిజన్ తమ సొంత సంపద నుంచి లేదా అతని స్వంత ఆస్థినుంచి తనను తాను కాపాడుకోలేక పోయినప్పుడు ప్రాథమికంగా సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్(ఆర్డిఓ) అధ్యక్షతన ఉన్న ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

కార్యక్రమంలో ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ ఎం.శ్రీహరి, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడి బి. రామ్ కుమార్ ప్రసంగించారు. ఈ అవగాహన సదస్సులో ఎల్‌డిఎండి.నీలాద్రి, పశుసంవర్ధకశాఖ జెడి గోవిందరాజులు, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య, ఆర్ఐఓ కె.యోహాన్, డిపిఓ కె. అనురాధ, జిల్లా హౌసింగ్ అధికారి జి.వి.వి.సత్యనారాయణ, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్ కుమార్,సోషనల్ వెల్ఫేర్ జెడి,బి.సి. కార్పొరేషన్ ఈడి ఎన్.పుష్పలత, జిల్లా మత్స్యశాఖ అధికారి బి.నర్సయ్య, ఐసిడిఎస్ పిడి పి. శారద, వివిధ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమగ్ర అభివృద్ధికి చట్టం చేయాలి

**- చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిచ్చుక ఆదిశేషు**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** చేనేత కార్మికుల సమగ్ర అభివృద్ధికి చట్టం చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని. చేనేతకు మరణశాస న మైన జీఎస్టీ నుండి చేనేతను మినహాయించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిచ్చుక ఆదిశేషు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ప్రపంచ చేనేత దినోత్సవాన్ని స్థానిక పత్తే బాధ మరకవారి వీధి సెంటర్ వద్ద చేనేత కార్మికులు చేనేత దినోత్సవాన్నిఘనంగా జరుపుకున్నారు. ముందుగా చేనేత మగ్గం పతాకాన్ని పిచ్చుక ఆదిశేషు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మగ్గం నేస్తున్న చేనేత కార్మికులకు 200 యూనిట్లకు.

పవర్లూమ్ కార్మికులకు 500 యూనిట్లకు ఉచిత విద్యుత్తు అందజేస్తామని ప్రకటించడాన్ని సంఘం స్వాగతిస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న చేనేత రిజర్వేషన్ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని ,నేతన్న నేస్తం పథకాన్ని పునరుద్ధరించి చేనేత కార్మికులను ఆదుకోవాలని, అదాని స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని,పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మరక శివయ్య డివైఎఫ్ఐ నాయకులు కొల్లి ఈశ్వర్ మరక జగన్నాధ రావు మహిళా చేనేత కార్మికులు ఇతర వృత్తిదారులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ పెంపొందించాలి





**- ఇంచార్జి కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే అంజిబాబు, పీతల సుజాత**

**భీమవరం,మేజర్ న్యూస్ :** 11వ జాతీయ చేనేత దినోత్సవం - 2025" పురస్కరించుకొని జిల్లా చేనేత ,జౌళి శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రకాశం చౌక్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఏర్పాటు చేసిన చేనేత వాక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తొలుత శాసనసభ్యులు , పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మునిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చేనేత వస్త్ర ప్రదర్శన,అమ్మకం ప్రారంభం, నేత కార్మికులకు సత్కారం కార్యక్రమాల్లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి అనేక కష్టాలు పడే వారని, నేడు ఆన్‌లైన్ మార్కెట్లు, డిజిటల్ పోర్టల్స్, ప్రభుత్వ వేదికలు వంటి అవకాశాలు అందుబాటులో కి వచ్చాయి. జిల్లాలో నర్సాపురం లేస్‌కు జిఐ ట్యాగ్ పొందడం జరిగిందన్నారు. కష్టానికి మెళుకువలు,నైపుణ్యం జోడిస్తే చేనేతకు మంచి వైభవం వస్తుందన్నారు. రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత మాట్లాడుతూ చేనేత కేవలం జీవనోపాధి మాత్రమే కాకుండా మన సంస్కృతికి, మన ప్రత్యేకతకు నిదర్శనమన్నారు. ఇటువంటి గొప్ప రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. ఈ సందర్భంగా ఉత్తమ చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. తొలుత చేనేత వస్త్రాల తయారీ వివరాలను అడిగి తెలుసుకుని ఇన్చార్జి కలెక్టర్ ఒక చేనేత షర్టును డబ్బులు చెల్లించి కొనుక్కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి కె.అప్పారావు, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, నేత కార్మికులు, వివిధ శాఖల జిల్లా అధికారులు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో డ్రైవర్‌కు గాయాలు




**భీమడోలు,మేజర్ న్యూస్ :** లారీని వెనుక నుండి తులసి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సు డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యాడు. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున ఏలూరు జాతీయ రహదారిలోని పోలసానిపల్లి వంతెనపై చోటుచేసుకుంది. ఆ సమయంలో బస్సులో మొత్తం 30 మంది ప్రయాణికులు ఉన్నారు.వారికి ఎటువంటి గాయాలు కాలేదు. హైవే సిబ్బంది క్షతగాత్రుడిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మహిళలు ఉల్లాసంగా హర్ ఘర్ తిరంగా





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా అందరిని జాగృతి పరిచేందుకు హౌర్ ఘర్ తిరంగా ఇంటింటా జాతీయ పతాకం మువ్వన్నెల జెండా ఎగరాలని పిలుపునిస్తూ డ్వాక్రా మహిళలు ముదినేపల్లిలో డిఆర్డిఏ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. ముగ్గుల పోటీలు, లెమన్ స్పూన్,మ్యూజికల్ చైర్ తదితర పోటీలను డిఆర్ డిఎ కార్యాలయం ముందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీఎంఓ కె శ్రీనివాస్,సీసీలు సత్యవర్ధన్ , ఫణి , కల్పన ,నాగలక్ష్మి ,బుక్ కీపర్లు .ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని గౌరవిస్తూ ఈనెల 15 వరకు ఈ కార్యక్రమాలను నిర్వహించనునట్లు ఏపీఎంఓ శ్రీనివాస్ తెలిపారు.

## పాములపర్రులో పుంత రోడ్డు సమస్య పరిష్కారం

**- శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు**
**- ఆకివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.జగదీశ్వర రావు**



**ఉండి,మేజర్ న్యూస్ :** ఉండి మండలం, పాములపర్రు గ్రామంలో పుంత రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఏర్పడిన వివాదాన్ని గ్రామ పెద్దలతో చర్చించి పరిష్కరించడం జరిగిందని ఆకివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.జగదీశ్వర రావు తెలిపారు. ఈ వివాదంపై స్థానిక అధికారులు,గ్రామ పెద్దలు చర్చించి ఒక పరిష్కారానికి వచ్చారన్నారు.రీ-సర్వేకు ముందు ఆర్.ఎస్.నెం. 201-1,200-3లలో 0.82 సెంట్లుగా ఉన్న భూమి, రీ-సర్వే తర్వాత ఎల్.పి.యం. నెం.344 ,345లలో 0.87 సెంట్లుగా నమోదై ంది. ఈ భూమిలో 0.45 సెంట్లను దళితుల స్మశానవాటిక కోసం కేటాయిస్తూ 2023లో అప్పటి తహశీల్దార్, ఉండి వారు పాములపర్రు పంచాయతీకి స్వాదీన ధృవీకరణ పత్రం అందించారు. మిగిలిన 0.42 సెంట్లలో రోడ్డు మార్గాన్ని అబి,వృద్ధి చేయాలని నిర్ణయించారు .అయితే, ఇటీవల రోడ్డు నిర్మాణం కోసం సర్వే చేపట్టినప్పుడు, కొంతమంది గ్రామస్తులు స్మశానవాటికలో రోడ్డు నిర్మిస్తున్నారని అపోహపడి సర్వేను అడ్డుకున్నారు. ఈ విషయంపై గ్రామ పెద్దలతో చర్చించిన ఉండి తహశీల్దార్, ఆకివీడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. స్మశానవాటికకు కేటాయించిన 0.45 సెంట్లలో ఎటువంటి రోడ్డు నిర్మాణం చేపట్టడం లేదని, మిగిలిన 0.42 సెంట్లలో మాత్రమే రోడ్డు నిర్మిస్తున్నారని వివరించారు. పాములపర్రు, కోలమూరు గ్రామాలకు చెందిన పెద్దలను పిలిచి ఈ విషయంపై అవగాహన కల్పించారు. వారందరూ అధికారుల వివరణతో సంతృప్తి చెంది ఒక ఒప్పందానికి వచ్చారు. అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో, ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుం డా పుంత రోడ్డు నిర్మాణం జరుగుతుందని అధికారులు తెలియ జేశారు.సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి.జగదీశ్వర రావు మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి ఎవరైనా ఇక్కడకు వచ్చి శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తే, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

# చేనేత కార్మికులకు అండగా ఎన్‌డిఏ ప్రభుత్వం






**వీవర్స్ కమ్యూనిటీ భవనాల అభివృద్ధికి చేయూత**
**ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్**

**నర్సాపురం,మేజర్‌న్యూస్:** పట్టణంలోని వీవర్స్ కమ్యూనిటీ భవనాలను ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. స్థానిక 18 వ వార్డులో మనవులమ్మ ఆలయం వద్ద జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కష్టాలను తెలుసుకొని చేనేత మగ్గాలకు 200 యూనిట్లు కరెంటు, చేనేత మరమగాలకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తున్నట్టు ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. పట్టణంలోని చేనేత కులాలకు చెందిన పలు వీవర్స్ యూనిట్ భవనాల అభివృద్ధికి. స్మశాన వాటిక కి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని అన్నారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ నియోజకవర్గం లోని చేనేత సొసైటీలను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకొని వాటి ద్వారా చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు త్వరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఎన్డీఏ ప్రభుత్వం నేతన్నల పట్ల మంచి హృదయంతో వారికి కావలసిన ఏర్పాట్లు చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం ప్రభుత్వ విప్ ముమ్మిడి నాయకర్ చేతుల మీదుగా చేనేత కార్మికుల ను సత్కరించారు. ఈ కార్యక్రమానికి వీవర్స్ యూనిటెడ్ ఫ్రంట్ పట్టణ అధ్యక్షులు కనకం వర ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్య సహకార సంఘాల అభివృద్ధి సంస్థచైర్మన్ కొల్లు పెద్దిరాజు. మాజీ ఏఎంసీ చైర్మన్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్. మాజీ కౌన్సిలర్లు గోరు సత్యనారాయణ. మా ఊరి పెద్ద సత్యనారాయణ. సమతం చిన్న. వలవల నాని. సిర్రం నాగేంద్ర. ఆనం ఆనంద్ కుమార్. వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ కార్యదర్శి ఒగ్గు సత్యనారాయణ కోశాధికారి సమతం శివ. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూడిద జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర మేధావుల ఫోరమ్ కార్యదర్శిగా బివి రావు



కైకలూరు,మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కైకలూరు నియోజకవర్గం నాయకులు సీఏ బీవీ రావుని వైసీపీ రాష్ట్ర మేధావుల ఫోరమ్ కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో బివి రావు మాట్లాడుతూ నామీద నమ్మకంతో జగన్మోహన్ రెడ్డి పదవీ బాధ్యతలు అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పులివెందుల జెడ్ పి టి సి ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఎమ్మెల్సీ వైసీపీ రాష్ట్ర బీసీ విభాగ అధ్యక్షులు రమేష్ యాదవ్ ఇతర నాయకులు మీద తెలుగుదేశం గుండాల దాడిని తీవ్రంగా ఖండించారు. ఇటీవల గుడివాడలో బీసీ నేత జిల్లా పరిషత్ చైర్మన్ గౌడ్ సామాజిక వర్గానికి చెందిన ఉప్పల హారిక మీద తెలుగుదేశం దాడి చేయడం దారుణం అన్నారు. ఈ దాడిని యాదవ సామాజిక వర్గం తరఫున బడుగు బలహీన వర్గాల తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాల వారు కూటమికి తగిన గుణపాఠం చెప్తామని 2029లో ప్రజలు గద్ద దింపే పరిస్థితి నెలకొంది అన్నారు.

## ఉమెన్ అచీవర్స్ అవార్డు పొందిన టీచర్ నీలిమకు కలెక్టర్ అభినందనలు






**ఏలూరు,మేజర్ న్యూస్ :** గత నెల ట్యాల్ మేగజైన్ , పింక్ , బేటి బచావో బేటి పడావో మరికొన్ని సంయుక్త నిర్వహణలో జరిగిన సౌత్ ఇండియా ఉమెన్ అచీవర్స్ అవార్డు" పొందిన ఉపాధ్యాయురాలు నీలిమను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అభినందించారు. దక్షిణ భారతదేశంలో ఉన్న మహిళల కోసం ఇచ్చే ఈ అవార్డులో ఆంధ్ర రాష్ట్రం నుంచి నీలిమ ఎంపిక అవడం జరిగింది. కళా సాంస్కృతిక రంగంలో ఆమెకు ఈ అవార్డును ఇచ్చారు. ఉపాధ్యాయురాలిగా పని చేస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ, గాయకురాలిగా,రచయితగా సాంస్కృతిక సేవ చేస్తూ ,జానపద నృత్య విభాగంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి రాష్ట్ర స్థాయి,జాతీయస్థాయిలో బహుమతులు గెలుచుకునే లాగా తర్ఫీదుని ఇవ్వడం మొదలైన కార్యక్రమాలు చేస్తూ ఉండటం వలన ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డు కోసం మొత్తం ఐదు దశలు ఉండగా కేవలం నాలుగవ దశలోనే నీలిమని ఎంపిక చేయటం జరిగింది. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ చే నీలిమ అందుకోవడం జరిగింది. ఇటువంటి విజయాలను మరిన్ని సాధించాలనిసాధించాలని జిల్లా కలెక్టర్ అభినందించారు. స్త్రీ సాధికారతను సమాజం గుర్తించాలన్నారు.

## ముగిసిన తల్లిపాల వారోత్సవాలు




**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మొగల్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఈ నెల ఒకటి నుండి జరుపుతున్న తల్లిపాల వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. వారం రోజులపాటు తల్లిపాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వివిధ చోట్ల సదస్సులు, కళా జాతాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ముగింపు సందర్భంగా మండలంలోనితూర్పుతాళ్లు గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తూర్పుతాళ్లు సెక్టార్ సూపెర్వైజర్ సి హెచ్ దుర్గా భవాని మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మొదటిటీకా,రోగనిరోధక శక్తిని కలుగచేస్తుందని,తల్లిపాలు వలన తల్లికి,- బిడ్డకి కలిగే ప్రయోజనాలు పై తల్లులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో బుజ్జమ్మ, సత్య కుమారి,ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు బేబీ రాణి మార్తామ్మా,ముత్యాలమ్మ మహా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలు ఎగుమతి చేసే స్థితికి ఎదగాలి

**ఆర్డీవో దాసిరాజు**



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** నరసాపురం ప్రాంతంలో చేనేత వస్త్రాల తయారీకి ఎంతో చరిత్ర ఉన్నదని, సంఘాలుగా ఏర్పడి తయారుచేసిన వస్త్రాలను ఎగుమతి చేసే స్థితికి అభివృద్ధి కావాలని ఆర్డీవో దాసిరాజు అన్నారు. గురువారం మండలం లోని రుస్తుం బాధ పంచాయతీలో గల అంతర్జాతీయ లేస్ ట్రేడ్ సెంటర్లో11 వ జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో దాసిరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఐ ఎల్ టి సి కన్వీనర్ కలవకోలను నాగ తులసీరావ్ సీనియర్ చేనేత కార్మికులకు సత్కరించారు. ఈ సందర్భంగా తులసీరావ్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు వారి జీవన విధానం మెరుగుపరచడానికి ఈపిసిహెచ్ సంస్థ ద్వారా తమ వంతు సహకారం అందిస్తామని,చేనేత కార్మికులకు వచ్చే ఆదాయం కన్నా బయట రోజు వారి కార్మికులకు వచ్చే ఆదాయం ఎక్కువగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సపోర్టర్ మెంబర్ అడ్డగళ్ల సాయిబాబా సీనియర్ చేనేత కార్మికులు అలంక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు స్వచ్ఛమైన పోషకాల గని



**కొయ్యలగూడెం రూరల్, మేజర్ న్యూస్ :** తల్లిపాలు స్వచ్ఛమైన పోషకాల గని అని బయ్యన్నగూడెం ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా బయ్యనగూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రం వద్ద బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు నిర్వహించిన సమావేశంలో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తల్లిపాలే శిశువుకు సహజ సిద్ధమైన టీకా అని , బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రిపాలు పట్టించాలని, అవి బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని కలిగిస్తాయని, తల్లిపాలు సంపూర్ణమైన పోషకాలు గని అని అన్నారు.

శిశువు ఎదుగుదలకు ఆరోగ్యానికి తల్లిపాలే ఎంతో కీలకమని, తల్లిపాలు వలన న్యూమోనియ , విరోచనాలు లాంటి వ్యాధులు రావని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భాష, ఏఎన్ఎం రాట్నాలమ్మ, అంగన్వాడి టీచర్లు కే. శాంతి కుమారి, పి ఎన్ బి లక్ష్మీకాంతం, బి కనకదుర్గ, బి ఎల్ ఎం నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి తూర్పు తాళ్ళు గ్రామ కమిటీ ఎంపిక

**అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు ముదునూరి**



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలో తూర్పు తాళ్ళు వైయస్సార్ పార్టీ గ్రామ కమిటీ ఎంపిక నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిన మన ప్రభుత్వంలో అమలు జరిపిన పథకాలు కానరావడం లేదన్నారు. ఎన్నికల ముందు ప్రజలను నమ్మించేందుకు ఎన్నో వాగ్దానాలు చేసిన కూటమి నాయకులు వైసీపీ నాయకులపై కక్ష తీర్చుకోవటమే పనిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా చేసుకుని అమలు జరిపామని, ఆ పథకాలు ప్రస్తుతం కనిపించడం లేదన్నారు. పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, ఈ విషయాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి అన్నారు. నిత్యం ప్రజలలో ఉంటూ అధికార పార్టీ వైఫల్యాలను తెలియజేయాలని ప్రసాదరాజు కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మైలబత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడు, యువజన విభాగం అధ్యక్షులు చిన మిల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షులుగా పులపర్తి సూర్యనారాయణ, కార్యదర్శిగా మామిడి చెట్టు కోటేశ్వరరావు, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.